# పైఙ్గలోపనిషత్తు

– బ్రహ్మశ్రీ కపిలవాయి రైవత

**ఉపోద్ఘాతము :**

పైఙ్గలుడు అనే గొప్ప తపస్వి, ఆత్మతత్త్వ జిజ్ఞాసి, తత్త్వవేత్త అగు యాజ్ఞవల్క్య మహామునీశ్వరుని ఆశ్రయించి, 12 సంవత్సరాలు గురుశుశ్రూష చేసెను. అటు పిమ్మట గురువర్యా! పరమరహస్యమగు 'కైవల్యము' గూర్చి బోధించమని కోరెను.

యాజ్ఞవల్క్యమహర్షి చెప్పసాగెను – అన్నిటికంటే ముందుగా ఉన్నది సత్–పదార్థము. అది నిత్యమైనది. అది పరిపూర్ణము, సనాతనము. ఇంకనూ ఎండమావిలో కనిపించు నీటివలె, ముత్యపు చిప్పయందు భాసించు వెండిరూపమువలె, దూరముగా ఉన్న రాతిబండలో మానవాకృతివలె, స్ఫటికమందు కనబడు వివిధమైన రంగులు రేఖలవలె ఆ సత్–పదార్థమందు అనిర్వచనీయమైన మూలప్రకృతి ఉన్నది. వాస్తవానికి లేనిదే, కానీ ఉన్నట్టు అయినది. సత్–ప్రకృతుల ప్రతిబింబములు సాక్షిచైతన్య–ఈశ్వరచైతన్యములుగా ఉన్నవి. సృష్టిస్థితిలయకర్త, సర్వజ్ఞుడైన ఈశ్వరునియందున్న ఆవరణశక్తి నుండి విక్షేపశక్తి ఏర్పడినది. దాని ప్రతిబింబము హిరణ్యగర్భచైతన్యమైనది. విక్షేపశక్తి నుండి అహంకారము అను స్థూలశక్తి జనించెను. దాని ప్రతిబింబము విరాట్–చైతన్యమైనది. వీటన్నిటియందున్నది అద్వితీయమైన పరబ్రహ్మమే. అదియే ఒకవైపుగా స్వకీయమే అయినట్టి ప్రకృతియందు ప్రతిబంబిస్తూనే, మరొకవైపు నుండి సాక్షి చైతన్యముగా ఉండి, ప్రకృతిని చైతన్య పరచుచున్నది.

అటుపైన స్వసంకల్పముచే తమోగుణాధిష్ఠితమైన ఆ పరబ్రహ్మ నుండి పంచభూతములు తన్మాత్రలుగా ఉద్భవించెను. అవే సత్త్వరజస్తమోగుణములు ఆయెను. క్రమముగా స్థూల పంచభూతములు, వాటి నుండి అనంతకోటి బ్రహ్మాండములు, ప్రతి

బ్రహ్మాండములో 14 లోకములు ఉద్భవించాయి. పరమాత్మ పంచభూతములు యొక్క రజోగుణాంశము నుండి ప్రాణాది పంచవృత్త్యాత్మకమైన ప్రాణశక్తిని, సత్త్వగుణాంశము నుండి జ్ఞానేంద్రియతత్త్వములను సృజించెను. సమిష్టిచేత ఆయా అధిష్ఠాతృదేవతలను ఉద్భవింపజేసెను. ఈ విధముగా ఏర్పడిన సృష్టియందు  ఈశ్వరుడు చైతన్యస్వరూపుడై ప్రవేశించాడు.

సర్వజ్ఞుడైన ఈశ్వరుడు తన కల్పన ఐన వ్యష్టిదేహమున ప్రవేశించి, మోహితుడు అగుచూ, జీవత్వమును పొందియున్నాడు. 'నేను జీవుడను' అనే భ్రమవలన స్థూల–సూక్ష్మ–కారణ దేహత్రయముతో మమేకమై 'నేను కర్తను' 'నేను అనుభవించువాడను' అను స్వకీయ కల్పనకు బద్ధుడు అగుచున్నాడు. జనన–మరణములనూ భావిస్తున్నాడు.

పైఙ్గలమహర్షి యాజ్ఞవల్క్యమహర్షిని ప్రశ్నించెను – సర్వలోకాలను సృష్టించి, నిలిపి, లయం చేయగల సమర్థుడు, అంతటా వ్యాపించియున్న ఈశ్వరుడు, ఎట్లు జీవుడుగా అగుచున్నాడు ?

యాజ్ఞవల్క్యుడు చెప్పెను – ఓ పైఙ్గలా! స్థూల సూక్ష్మ–కారణ దేహ పూర్వకముగా జీవ – ఈశ్వర తత్త్వమును వివరిస్తున్నాను, సావధాన చిత్తుడవై ఏకాగ్రతతో విను. ఈశ్వరుడు పంచీకృతములైన మహాభూతముల లేశమునుండి వ్యష్టి–సమిష్టి రూపములుగా స్థూల శరీరములను యథాప్రకారముగా సృష్టించుచున్నాడు. అపంచీకృత మహాభూతముల యొక్క రజోగుణము నుండి ప్రాణశక్తి, కర్మేంద్రియములను సృష్టించెను. సత్త్వగుణము నుండి అంతఃకరణము, జ్ఞానేంద్రియ ములు సృష్టించెను. ఇక కోశములు ఐదు. 1. అన్నమయకోశము. ఇది అన్నరసము చేతనే జనించి, వృద్ధిపొంది, అన్నరసమయమగు పృథివియందు లీనమగుచున్నది. ఇదియే స్థూలశరీరము. 2. ప్రాణమయకోశము. కర్మేంద్రియములతో కూడిన పంచ ప్రాణములు. 3. మనోమయకోశము. ఐదు జ్ఞానేంద్రియములతో కూడిన

మనోరూపము. 4. విజ్ఞానమయకోశము. ఐదు జ్ఞానేంద్రియములతో కూడిన బుద్ధి. ఇట్టి ప్రాణ–మనో–విజ్ఞానకోశములను కలిపి లింగశరీరము. 5. ఆనంద మయకోశము స్వస్వరూపము యొక్క అజ్ఞానము. ఇదియే కారణశరీరము. 1. జ్ఞానేంద్రియ పంచకము, 2. కర్మేంద్రియపంచకము, 3. ప్రాణపంచకము, 4. భూత పంచకము, 5. అంతఃకరణ చతుష్టయము, 6. కామము, 7. కర్మ, 8. తమస్సు ఇది పుర్యష్టకము.

పరబ్రహ్మాజ్ఞను అనుసరించి విరాట్ పురుషుడు వ్యష్టిదేహములో ప్రవేశించి, బుద్ధిని అధిష్ఠించినవాడై విశ్వత్వాన్నిపొంది, విశ్వము (ప్రపంచము) అని పిలవబడుచున్నాడు. వ్యష్టియొక్క సూక్ష్మ దేహములో ప్రవేశించి, ఆ విరాట్టు మనస్సును అధిష్ఠించి, తేజస్త్వాన్నిపొంది, తైజసుడు అని పిలవబడుచున్నాడు. మాయను ఉపాధిగా తీసుకొని అవ్యక్తముతో కూడుకున్నవాడై వ్యష్టియొక్క కారణ శరీరములో ప్రవేశించి ప్రాజ్ఞత్వమునుపొంది, ప్రాజ్ఞుడు అని పిలువబడుచున్నాడు. అవ్యక్తతత్త్వముచే ఆవరించబడిన స్వస్వరూపము "తత్త్వమసి" "సోऽహమ్" మొదలగు మహావాక్యముల యొక్క శ్రవణ–మనన–నిదిధ్యాసలచే ఏకైక–పరబ్రహ్మముగా అనుభవమగుచున్నది. ఈశ్వరుడు జాగ్రత్–స్వప్న–సుషుప్తి అవస్థలను పొంది, ఉద్విగ్నత వలన జీవించుట మరణించుట అనే స్థితులను పొందినవాడగుచున్నాడు.

ఈ విధంగా పూర్వకర్మ ఫలముల ప్రభావముచే సుడిగుండములో పడిన కీటకమువలె దేహ–దేహాంతరములలోనికి జీవులు సుదీర్ఘ ప్రయాణములు నిర్వర్తిస్తున్నారు. మరొకప్పుడు అనేక జన్మలలో సంచరిస్తున్న ఈ జీవులు తన సత్కర్మల పరిపాకము చేత మోక్షేచ్ఛను పొందుచున్నారు. అటు పిమ్మట సద్గురువును ఆశ్రయించి, చిరకాలము గురుసేవచేసి, వారిలో ఒకానొకడు మోక్షమును పొందుచున్నాడు. విచారణ చేయనివానికి బంధము, విచారణచే మోక్షము కలుగుచున్నాయి. అందుచేత జగత్–జీవ–పరమాత్మలను గూర్చి ఎల్లప్పుడు విచారణ చేయవలెను.

పైఙ్గలుడు - మహాత్మా, యాజ్ఞవల్క్యా, మహావాక్యములు, వాటి వివరణార్థములు విశదీకరించండి. యాజ్ఞవల్క్యుడు - **"తత్త్వమసి, త్వం తదసి, త్వం బ్రహ్మాసి, అహం బ్రహ్మాస్మి ఇత్యనుసన్ధానం కుర్యాత్"** ఈ మహావాక్యముల మహత్తర ఉద్దేశ్యర్థనమును ఎల్లప్పుడు అనుసంధానం చేయాలి. సర్వజ్ఞుడు, 'మాయ' ఉపాధిగా కలిగిన వాడు, సచ్చిదానంద స్వరూపుడైన పరబ్రహ్మ తత్ పదానికి వాచ్యార్థము. అదియే అంతఃకరణముతో కూడి, నేను అనే భావనను (అవిద్యను) అవలంబించి త్వమ్ పదానికి వాచ్యార్థము అగుచున్నది. ఈశ్వరునికి సంబంధించినది మాయ. జీవునికి సంబంధించినది అవిద్య. ఈ మాయ-అవిద్యలను విడిచి-పెట్టినప్పుడు తత్-త్వమ్ పదార్థము ప్రత్యగభిన్నమగు బ్రహ్మమే.

అట్టి తత్త్వమసి, అహం బ్రహ్మాస్మి, మొదలగు మహావాక్యముల అర్థవిచారణయే "శ్రవణము" అగును. శ్రవణము చేసిన మహావాక్యార్థములను ఏకాంతముగా అనుసంధానము చేయడము "మననము" అని చెప్పబడుతోంది. శ్రవణ-మననములచే సిద్ధించిన అర్థమునందు సంశయరహితముగా, ఏకాగ్రముగా బుద్ధిని స్థాపించటమే "నిదిధ్యాసనము".

ఈ కనబడేదంతా బ్రహ్మమునందు విలీనమయ్యే స్వభావము కలిగియున్నది. కాబట్టి బ్రహ్మతత్త్వమును ఉపాసించు బ్రాహ్మణుడు సర్వసమ దర్శనముచే సమాహితుడై, సర్వమును 'తత్-త్వమ్' పదైక్యమును సదా ఉపాసించవలె. అప్పుడు మేఘములు తొలగగానే సూర్యుడు ప్రకాశించురీతిగా, అజ్ఞానము తొలగి ఆత్మానుభవానందము ఆవిర్భవించగలదు.

పైఙ్గలుడు - ఆత్మజ్ఞాని యొక్క కర్మలు ఏవి ? అతని స్థితి ఎట్టిది ? యాజ్ఞవల్క్యుడు - అమానిత్వము మొదలగు (భగవద్గీతలో 13వ అధ్యాయంలో చెప్పినవి) గుణసంపన్నుడగు ముముక్షువు 21 వంశములను (తరములను)

తరింపజేయుచున్నాడు. బ్రహ్మమును ఎరిగి బ్రహ్మవేత్త అగుచుండుటచే '101' వంశములను (తరములను) సముద్ధరిస్తున్నాడు.

ఈ జగత్తులో ఆత్మజ్ఞాని తన యొక్క ప్రారబ్ధకర్మ మిగిలి ఉన్నంత వరకు పాము కుబుసమును విడచువిధంగా సర్వము త్యజించి వ్యవహరించును. ప్రారబ్ధానుభావనంతరము ఇక్కడ – అక్కడ అనే ప్రదేశ నియమము లేనివాడై, ఎక్కడైనా ఒకచోట భౌతిక దేహమును త్యజించి కైలవ్యపదము పొందుచున్నాడు. అట్టివాడు దేహమును త్యజించినప్పుడు, ఆ భౌతిక దేహమును దిగ్బలి (పురుగులు మొదలైనవి ఆహారముగా పొందురీతి) గాని, ఖననముగాని (పాతిబెట్టుట) చేయవలెను. ఆత్మజ్ఞానికి దేహత్యాగానంతరము శౌచక్రియలు, అగ్నికార్యములు, పిండోదకములు, శ్రాద్ధములు మొదలైన వాటితో పని ఉండదు. మరొక ముఖ్య విషయం – ఆత్మజ్ఞాని ఐననూ భౌతిక ఉపాధి ఉన్నంత వరకు గురువును సేవించవలెను, వదలకూడదు.

ఎవ్వరు ఈ ఉపనిషత్తులో చెప్పబడుచున్న జీవబ్రహ్మైక్య పాఠ్యాంశమును శ్రద్ధగా అధ్యయనము చేస్తారో వారు అగ్నివలె, వాయువువలె, ఆదిత్యునివలె, విష్ణువువలె, రుద్రునివలె పవిత్రులగుచున్నారు. వేదములో చెప్పిన అన్ని వ్రతములను అనుసరించిన సత్ఫలము అంతయూ వచ్చి చేరగలదు. అట్టివాడు ఏ పంక్తిలో ఉంటే ఆ పంక్తి మొత్తమూ పావనమగును.

స్వస్తి

# పైఙ్గలోపనిషత్  శుక్లయజుర్వేదీయ సామాన్య ఉపనిషత్

శ్లో. పైంగలోపనిషద్వేద్యం పరమానందవిగ్రహమ్ ।
పరితః కలయే రామం పరమాక్షరవైభవమ్ ॥

ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణముదచ్యతే ।
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

## అథ పైఙ్గలోపనిషత్ ప్రారంభః

### 1. ప్రథమోఽధ్యాయః

అథ హ పైంగలో యాజ్ఞవల్క్యముపసమేత్య
ద్వాదశవర్షశుశ్రూషాపూర్వకం
పరమరహస్యకైవల్యమనుబ్రూహీతి పప్రచ్ఛ । స హోవాచ
యాజ్ఞవల్క్యః సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్ ।
తన్నిత్యముక్తమవిక్రియం సత్యజ్ఞానానందం పరిపూర్ణమ్
సనాతనమేకమేవాద్వితీయం బ్రహ్మ ।
తస్మిన్మరుశుక్తికాస్థాణుస్ఫటికాదౌ
జలరౌప్యపురుషరేఖాదివల్లోహితశుక్లకృష్ణగుణమయీ
గుణసామ్యానిర్వాచ్యా మూలప్రకృతిరాసీత్ । తత్ప్రతిబింబితమ్
యత్తత్సాక్షిచైతన్యమాసీత్ । సా పునర్వికృతిం ప్రాప్య
సత్త్వోద్రిక్తాఽవ్యక్తాఖ్యావరణశక్తిరాసీత్ । తత్ప్రతిబింబితమ్
యత్తదీశ్వరచైతన్యమాసీత్ । స స్వాధీనమాయః సర్వజ్ఞః
సృష్టిస్థితిలయానామాదికర్తా జగదంకురరూపో భవతి ।

స్వస్మిన్విలీనం సకలం జగదావిర్భావయతి ।
ప్రాణికర్మవశాదేష పటో యద్వత్ప్రసారితః
ప్రాణికర్మక్షయాత్పునస్తిరోభావయతి । తస్మిన్నేవాఖిలం విశ్వమ్
సంకోచితపటవద్వర్తతే । ఈశాధిష్ఠితావరణశక్తితో
రజోద్రిక్తా మహదాఖ్యా విక్షేపశక్తిరాసీత్ । తత్ప్రతిబింబితమ్
యత్తద్ధిరణ్యగర్భచైతన్యమాసీత్ । స మహత్తత్త్వాభిమానీ
స్పష్టాస్పష్టవపుర్భవతి ।
హిరణ్యగర్భాధిష్ఠితవిక్షేపశక్తితస్తమోద్రిక్తాహంకారాభిధా
స్థూలశక్తిరాసీత్ । తత్ప్రతిబింబితమ్
యత్తద్విరాటచైతన్యమాసీత్ । స తదభిమానీ స్పష్టవపుః
సర్వస్థూలపాలకో విష్ణుః ప్రధానపురుషో భవతి ।
తస్మాదాత్మన ఆకాశః సంభూతః, ఆకాశాద్వాయుః । వాయోరగ్నిః ।
అగ్నేరాపః । అద్భ్యః పృథివీ । తాని పంచ తన్మాత్రాణి
త్రిగుణాని భవంతి। స్రష్టుకామో జగద్యోనిస్తమోగుణమధిష్ఠాయ
సూక్ష్మతన్మాత్రాణి భూతాని స్థూలీకర్తుం సోఽకామయత ।
సృష్టేః పరిమితాని భూతాన్యేకమేకం ద్విధా విధాయ
పునశ్చతుర్ధా కృత్వా స్వేస్వేతరద్వితీయాంశైః పంచధా
సంయోజ్య పంచీకృతభూతైరనంతకోటిబ్రహ్మాండాని
తత్తదండోచితగోలకస్థూలశరీరాణ్యసృజత్ । స
పంచభూతానాం రజోంశాంశ్చతుర్ధా కృత్వా
భాగత్రయాత్పంచవృత్త్యాత్మకం ప్రాణమసృజత్ । స తేషామ్
తుర్యభాగేన కర్మేంద్రియాణ్యసృజత్ । స తేషాం సత్త్వాంశమ్
చతుర్ధా కృత్వా భాగత్రయసమష్టితః

పంచక్రియావృత్త్యాత్మకమంతఃకరణమసృజత్ । స తేషామ్
సత్త్వతురీయభాగేన జ్ఞానేంద్రియాణ్యసృజత్। సత్త్వసమష్టిత
ఇంద్రియపాలకానసృజత్ । తాని సృష్టాన్యండే ప్రాచిక్షిపత్ ।
తదాజ్ఞయా సమష్ట్యండం వ్యాప్య తాన్యతిష్ఠన్ ।
తదాజ్ఞయాహంకారసమన్వితో విరాట్ స్థూలాన్యరక్షత్ ।
హిరణ్యగర్భస్తదాజ్ఞయా సూక్ష్మాణ్యపాలయత్ । అండస్థాని తాని
తేన వినా స్పందితుం చేష్టితుం వా న శేకుః । తాని
చేతనీకర్తుం సోఽకామయత బ్రహ్మాండబ్రహ్మరంధ్రాణి
సమస్తవ్యష్టిమస్తకాన్విదార్య తదేవానుప్రావిశత్ । తదా
జడాన్యపి తాని చేతనవత్స్వకర్మాణి చక్రిరే । సర్వజ్ఞేశో
మాయాలేశసమన్వితో వ్యష్టిదేహం ప్రవిశ్య తయా మోహితో జీవత్వమగమత్ ।
శరీరత్రయతాదాత్మ్యాత్కర్తృత్వభోక్తృత్వతామగమత్ ।
జాగ్రత్స్వప్నసుషుప్తిమూర్ఛామరణధర్మయుక్తో
ఘటీయంత్రవదుద్విగ్నో జాతో మృత ఇవ కులాలచక్రన్యాయేన పరిభ్రమతీతి ॥

॥ ఇతి ప్రథమోఽధ్యాయః ॥

## 2. ద్వితీయోఽధ్యాయః

అథ పైంగలో యాజ్ఞవల్క్యమువాచ సర్వలోకానామ్
సృష్టిస్థిత్యంతకృద్విభురీశః కథం జీవత్వమగమదితి । స
హోవాచ యాజ్ఞవల్క్యః స్థూలసూక్ష్మకారణదేహోద్భవపూర్వకమ్
జీవేశ్వరస్వరూపం వివిచ్య కథయామీతి
సావధానేనైకాగ్రతయా శ్రూయతాం । ఈశః
పంచీకృతమహాభూతలేశానాదాయ

వ్యష్టిసమష్ట్యాత్మకస్థూలశరీరాణి యథాక్రమమకరోత్ ।
కపాలచర్మాంత్రాస్థిమాంసనఖాని పృథివ్యంశాః ।
రక్తమూత్రలాలాస్వేదాదికమవంశాః ।
క్షుత్తృష్ణోష్ణమోహమైథునాద్యా అగ్న్యంశాః ।
ప్రచారణోత్తారణశ్వాసాదికా వాయ్వంశాః । కామక్రోధాదయో
వ్యోమాంశాః । ఏతత్సంఘాతం కర్మణి సంచితం త్వగాదియుక్తమ్
బాల్యాద్యవస్థాభిమానాస్పదం బహుదోపాశ్రయం స్థూలశరీరమ్ భవతి ॥

అథాపంచీకృతమహాభూతరజోంశభాగత్రయసమష్టితః
ప్రాణమసృజత్ । ప్రాణాపానవ్యానోదానసమానాః ప్రాణవృత్తయః ।
నాగకూర్మకృకరదేవదత్తధనంజయా ఉపప్రాణాః ।
హృదాసననాభికంఠసర్వాంగాని స్థానాని ।
ఆకాశాదిరజోగుణతురీయభాగేన కర్మేంద్రియమసృజత్ ।
వాక్పాణిపాదపాయూపాస్థాస్తద్వృత్తయః ।
వచనాదానగమనవిసర్గానందాస్తద్విషయాః ॥

ఏవం భూతసత్త్వాంశభాగత్రయసమష్టితోఽన్తఃకరణమసృజత్ ।
అంతఃకరణమనోబుద్ధిచిత్తాహంకారాస్తద్వృత్తయః ।
సంకల్పనిశ్చయస్మరణాభిమానానుసంధానాస్తద్విషయాః ।
గలవదననాభిహృదయభ్రూమధ్యం స్థానమ్ ।
భూతసత్త్వతురీయభాగేన జ్ఞానేంద్రియమసృజత్ ।
శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణాస్తద్వృత్తయః ।
శబ్దస్పర్శరూపరసగంధాస్తద్విషయాః ।
దిగ్వాతార్కప్రచేతోఽశ్వివహ్నీంద్రోపేంద్రమృత్యుకాః । చంద్రో
విష్ణుశ్చతుర్వక్త్రః శంభుశ్చ కారణాఽధిపాః ॥

అథాఽన్నమయప్రాణమయ మనోమయ విజ్ఞానమయాఽనందమయాః పంచ
కోశాః, అన్నరసేనైవ భూత్వాన్నరసేనాభివృద్ధిమ్
ప్రాప్యాన్నరసమయపృథివ్యాం యద్విలీయతే సోఽన్నమయకోశః ।
తదేవ స్థూలశరీరం । కర్మేంద్రియైః సహ ప్రాణాదిపంచకమ్
ప్రాణమయకోశః । జ్ఞానేంద్రియైః సహ బుద్ధిర్విజ్ఞానమయకోశః ।
ఏతత్కోశత్రయం లింగశరీరమ్ ।
స్వరూపాజ్ఞానమానందమయకోశః । తత్కారణశరీరమ్ ॥

అథ జ్ఞానేంద్రియపంచకం కర్మేంద్రియపంచకమ్
ప్రాణాదిపంచకం వియదాదిపంచకమంతఃకరణచతుష్టయమ్
కామకర్మతమాంస్యష్టపురమ్ ॥

ఈశాజ్ఞయా విరాట్ వ్యష్టిదేహం ప్రవిశ్య బుద్ధిమధిష్ఠాయ
విశ్వత్వమగమత్, విజ్ఞానాఽత్మా చిదాభాసో విశ్వో వ్యావహారికో
జాగ్రత్స్థూలదేహాఽభిమానీ కర్మభూరితి చ విశ్వస్య నామ
భవతి । ఈశాజ్ఞయా సూత్రాత్మా వ్యష్టిసూక్ష్మశరీరమ్
ప్రవిశ్య మన అధిష్ఠాయ తైజసత్వమగమత్ । తైజసః
ప్రాతిభాసికః స్వప్నకల్పిత ఇతి తైజసస్య నామ భవతి ।
ఈశాజ్ఞయా మాయోపాధిరవ్యక్తసమన్వితో వ్యష్టికారణశరీరమ్
ప్రవిశ్య ప్రాజ్ఞత్వమగమత్ । ప్రాజ్ఞోవిచ్ఛిన్నః పారమార్థికః
సుషుప్త్యభిమానీతి ప్రాజ్ఞస్య నామ భవతి ।
అవ్యక్తలేశాజ్ఞానాచ్ఛాదితపారమార్థికజీవస్య
తత్త్వమస్యాదివాక్యాని బ్రహ్మణైకతాం జగుః
నేతరయోర్వ్యావహారికప్రాతిభాసికయోః ।

అంతఃకరణప్రతిబింబితచైతన్యం యత్తదేవావస్థాత్రయభాగ్భవతి ।
స జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థాః ప్రాప్య ఘటీయంత్రవదుద్విగ్నో
జాతో మృత ఇవ స్థితో భవతి । అథ
జాగ్రత్స్వప్నసుషుప్తిమూర్చ్ఛామరణాద్యవస్థాః పంచ భవంతి ॥

తత్తద్దేవతాగ్రహాన్వితైః శ్రోత్రాదిజ్ఞానేంద్రియైః
శబ్దాద్యర్థవిషయగ్రహణజ్ఞానం జాగ్రదవస్థా భవతి ।
తత్ర భ్రూమధ్యం గతో జీవ ఆపాదమస్తకం వ్యాప్య
కృషిశ్రవణాద్యఖిలక్రియాకర్తా భవతి । తత్తత్ఫలభుక్ చ
భవతి । లోకాంతరగతః కర్మార్జితఫలం స ఏవ భుంక్తే । స
సార్వభౌమవద్వ్యవహారాచ్ఛ్రాంత అంతర్భవనం ప్రవేష్టుమ్
మార్గమాశ్రిత్య తిష్ఠతి । కరణోపరమే
జాగ్రత్సంస్కారోత్థప్రబోధవద్గ్రాహ్యగ్రాహకరూపస్ఫురణమ్
స్వప్నావస్థా భవతి । తత్ర విశ్వ ఏవ
జాగ్రద్వ్యవహారలోపాన్నాడీమధ్యం చరంస్తైజసత్వమవాప్య
వాసనారూపకం జగద్వైచిత్ర్యం స్వభాసా భాసయన్యథేప్సితమ్
స్వయం భుంక్తే ॥

చిత్తైకకరణా సుషుప్త్యవస్థా భవతి ।
భ్రమవిశ్రాంతశకునిః పక్షౌ సంహృత్య నీడాభిముఖం యథా
గచ్ఛతి తథా జీవోఽపి జాగ్రత్స్వప్నప్రపంచే వ్యవహృత్య
శ్రాంతోఽజ్ఞానం ప్రవిశ్య స్వానందం భుంక్తే ॥

అకస్మాన్ముద్గరదండాద్యైస్తాడితవద్భయాజ్ఞానాభ్యామింద్రియసంఘ
ఆతైః కంపన్నివ మృతతుల్యా మూర్చ్ఛా భవతి ।

జాగ్రత్స్వప్నసుషుప్తిమూర్చ్ఛావస్థానామన్యా
బ్రహ్మాదిస్తంభపర్యంతం సర్వజీవభయప్రదా స్థూలదేహవిసర్జనీ
మరణావస్థా భవతి । కర్మేంద్రియాణి జ్ఞానేంద్రియాణి
తత్తద్విషయాన్ప్రాణాన్సంహృత్య కామకర్మాన్విత
అవిద్యాభూతవేష్టితో జీవో దేహాంతరం ప్రాప్య లోకాంతరమ్
గచ్ఛతి । ప్రాక్కర్మఫలపాకేనావర్తాంతరకీటవద్విశ్రాంతిమ్
నైవ గచ్ఛతి । సత్కర్మపరిపాకతో బహూనాం జన్మనామంతే
నృణాం మోక్షేచ్ఛా జాయతే । తదా సద్గురుమాశ్రిత్య
చిరకాలసేవయా బంధం మోక్షం కశ్చిత్ప్రయాతి । అవిచారకృతో
బంధో విచారాన్మోక్షో భవతి। తస్మాత్సదా విచారయేత్ ।
అధ్యారోపాపవాదతః స్వరూపం నిశ్చయీకర్తుం శక్యతే ।
తస్మాత్సదా విచారయేజ్జగజ్జీవపరమాత్మనో
జీవభావజగద్భావబాధే ప్రత్యగభిన్నం బ్రహ్మైవావశిష్యత

॥ ఇతి ద్వితీయోఽధ్యాయః ॥

## 3. తృతీయోఽధ్యాయః

అథ హైనం పైంగలః ప్రపచ్ఛ యాజ్ఞవల్క్యమ్
మహావాక్యవివరణమనుబ్రూహీతి । స హోవాచ
యాజ్ఞవల్క్యస్తత్త్వమసి త్వం తదసి త్వం బ్రహ్మాస్యహమ్
బ్రహ్మాస్మీత్యనుసంధానం కుర్యాత్ । తత్ర పారోక్ష్యశబలః
సర్వజ్ఞత్వాదిలక్షణో మాయోపాధిః సచ్చిదానందలక్షణో
జగద్యోనిస్తత్పదవాచ్యో భవతి । స
ఏవాంతఃకరణసంభిన్నబోధోఽస్మత్ప్రత్యయావలంబనస్త్వంపదవాచ్యో

భవతి । పరజీవోపాధిమాయావిద్యే విహాయ తత్త్వంపదలక్ష్యమ్ ప్రత్యగభిన్నం బ్రహ్మ । తత్త్వమసీత్యహం బ్రహ్మాస్మీతి వాక్యార్థవిచారః శ్రవణం భవతి । ఏకాంతేన శ్రవణార్థానుసంధానం మననం భవతి । శ్రవణమనననిర్విచికిత్సేఽర్థే వస్తున్యేకతానవత్తయా చేతఃస్థాపనం నిదిధ్యాసనం భవతి । ధ్యాతృధ్యానే విహాయ నివాతస్థితదీపవద్ధ్యేయైకగోచరం చిత్తం సమాధిర్భవతి । తదానీమాత్మగోచరా వృత్తయః సముత్థితా అజ్ఞాతా భవంతి । తాః స్మరణాదనుమీయంతే । ఇహానాదిసంసారే సంచితాః కర్మకోటయోఽనేనైవ విలయం యాంతి । తతోభ్యాసపాటవాత్సహస్రశః సదామృతధారా వర్షతి । తతో యోగవిత్తమాః సమాధిం ధర్మమేఘం ప్రాహుః । వాసనాజాలే నిఃశేషమమునా ప్రవిలాపితే కర్మసంచయే పుణ్యపాపే సమూలోన్మూలితే ప్రాక్పరోక్షమపి కరతలామలకవద్వాక్యమప్రతిబద్ధాపరోక్షసాక్షాత్కారమ్ ప్రసూయతే । తదా జీవన్ముక్తో భవతి ॥

ఈశః పంచీకృతభూతానామపంచీకరణం కర్తుమ్ సోఽకామయత । బ్రహ్మాండతద్గతలోకాన్కార్యరూపాంశ్చ కారణత్వం ప్రాపయిత్వా తతః సూక్ష్మాంగం కర్మేంద్రియాణి ప్రాణాంశ్చ జ్ఞానేంద్రియాణ్యంతఃకరణచతుష్టయమ్ చైకీకృత్య సర్వాణి భౌతికాని కారణే భూతపంచకే సంయోజ్య భూమిం జలే జలం వహ్నౌ వహ్నిం వాయౌ వాయుమాకాశే చాకాశమహంకారే చాహంకారం మహతి మహదవ్యక్తేఽవ్యక్తమ్ పురుషే క్రమేణ విలీయతే । విరాడ్డిరణ్యగర్భేశ్వరా

ఉపాధివిలయాత్పరమాత్మని లీయంతే ।
పంచీకృతమహాభూతసంభవకర్మసంచితస్థూలదేహః
కర్మక్షయాత్సత్కర్మపరిపాకతోఽపంచీకరణం ప్రాప్య
సూక్ష్మేణైకీభూత్వా కారణరూపత్వమాసాద్య తత్కారణమ్
కూటస్థే ప్రత్యగాత్మని విలీయతే । విశ్వతైజసప్రాజ్ఞాః
స్వస్వోపాధిలయాత్ప్రత్యగాత్మని లీయంతే । అండం జ్ఞానాగ్నినా
దగ్ధం కారణైః సహ పరమాత్మని లీనం భవతి । తతో బ్రాహ్మణః
సమాహితో భూత్వా తత్త్వంపదైక్యమేవ సదా కుర్యాత్ । తతో
మేఘాఽపాయేంఽశుమానివాత్మావిర్భవతి । ధ్యాత్వా
మధ్యస్థమాత్మానం కలశాంతరదీపవత్ ।
అంగుష్ఠమాత్రమాత్మానమధూమజ్యోతిరూపకం ॥ 1 ॥

ప్రకాశయంతమంతఃస్థం ధ్యాయేత్కూటస్థమవ్యయమ్ ।
ధ్యాయన్నాస్తే మునిశ్చైవ చాసుప్తేరామృతేస్తు యః ॥ ॥ 2 ॥

జీవన్ముక్తః స విజ్ఞేయః స ధన్యః కృతకృత్యవాన్ ।
జీవన్ముక్తపదం త్యక్త్వా స్వదేహే కాలసాత్కృతే ।
విశత్యదేహముక్తత్వం పవనోఽస్పందతామివ ॥ ॥ 3 ॥

అశబ్దమస్పర్శమరూపమవ్యయమ్
తథా రసం నిత్యమగంధవచ్చ యత్ ।
అనాద్యనంతం మహతః పరం ధ్రువమ్
తదేవ శిష్యత్యమలం నిరామయం ॥ ॥ 4 ॥

**॥ ఇతి తృతీయోఽధ్యాయః ॥**

# 4. చతుర్థోఽధ్యాయః

అథ హైనం పైంగలః ప్రపచ్ఛ యాజ్ఞవల్క్యం జ్ఞానినః కిమ్
కర్మ కా చ స్థితిరితి । స హోవాచ యాజ్ఞవల్క్యః ।
అమానిత్వాదిసంపన్నో ముముక్షురేకవింశతికులం తారయతి ।
బ్రహ్మవిన్మాత్రేణ కులమేకోత్తరశతం తారయతి ।
ఆత్మానం రథినం విద్ధి శరీరం రథమేవ చ । బుద్ధిం తు
సారథిం విద్ధి మనః ప్రగ్రహమేవ చ ॥ ॥ 1 ॥

ఇంద్రియాణి హయానాహుర్విషయాంస్తేషు గోచరాన్। జంగమాని
విమానాని హృదయాని మనీషిణః ॥ ॥ 2 ॥

ఆత్మేంద్రియమనోయుక్తం భోక్తేత్యాహుర్మహర్షయః । తతో నారాయణః
సాక్షాద్ధృదయే సుప్రతిష్ఠితః ॥ ॥ 3 ॥

ప్రారబ్ధకర్మపర్యంతమహినిర్మోకవద్వ్యవహరతి ।
చంద్రవచ్చరతే దేహీ స ముక్తశ్చానికేతనః ॥ ॥ 4 ॥

తీర్థే శ్వపచగృహే వా తనుం విహాయ యాతి కైవల్యమ్ ।
ప్రాణానవకీర్య యాతి కైవల్యమ్ ॥
తం పశ్చాద్దిగ్బలిం కుర్యాదథవా ఖననం చరేత్ । పుంసః
ప్రవ్రజనం ప్రోక్తం నేతరాయ కదాచన ॥ ॥ 5 ॥

నాశౌచం నాగ్నికార్యం చ న పిండం నోదకక్రియా । న
కుర్యాత్పార్వణాదీని బ్రహ్మభూతాయ భిక్షవే ॥ ॥ 6 ॥

దగ్ధస్య దహనం నాస్తి పక్వస్య పచనం యథా ।
జ్ఞానాగ్నిదగ్ధదేహస్య న చ శ్రాద్ధం న చ క్రియా ॥ ॥ 7 ॥

యావచ్ఛోపాధిపర్యంతం తావచ్ఛుశ్రూషయేద్గురుమ్ ।
గురువద్గురుభార్యాయాం తత్పుత్రేషు చ వర్తనమ్ ॥ ॥ 8 ॥

శుద్ధమానసః శుద్ధచిద్రూపః సహిష్ణుః సోఽహమస్మి సహిష్ణుః
సోఽహమస్మీతి ప్రాప్తే జ్ఞానేన విజ్ఞానే జ్ఞేయే పరమాత్మని హృది
సంస్థితే దేహే లబ్ధశాంతిపదం గతే తదా
ప్రభామనోబుద్ధిశూన్యం భవతి । అమృతేన తృప్తస్య పయసా కిమ్
ప్రయోజనం । ఏవం స్వాత్మానం జ్ఞాత్వా వేదైః ప్రయోజనం కిమ్
భవతి । జ్ఞానామృతతృప్తయోగినో న కించిత్కర్తవ్యమస్తి
తదస్తి చేన్న స తత్త్వవిద్భవతి । దూరస్థోఽపి న దూరస్థః
పిండవర్జితః పిండస్థోఽపి ప్రత్యగాత్మా సర్వవ్యాపీ భవతి ।
హృదయం నిర్మలం కృత్వా చింతయిత్వాప్యనామయం । అహమేవ
పరం సర్వమితి పశ్యేత్పరం సుఖం ॥ ॥ 9 ॥

యథా జలే జలం క్షిప్తం క్షీరే క్షీరం ఘృతే ఘృతమ్ ।
అవిశేషో భవేత్త్వజ్జీవాత్మపరమాత్మనోః ॥ ॥ 10 ॥

దేహే జ్ఞానేన దీపితే బుద్ధిరఖండాకారరూపా యదా భవతి
తదా విద్వాన్బ్రహ్మజ్ఞానాగ్నినా కర్మబంధం నిర్దహేత్ । తతః
పవిత్రం పరమేశ్వరాఖ్యమద్వైతరూపం విమలాంబరాభమ్ ।
యథోదకే తోయమనుప్రవిష్టం తథాత్మరూపో నిరుపాధిసంస్థితః ॥ ॥ 11 ॥

ఆకాశవత్సూక్ష్మశరీర ఆత్మా న దృశ్యతే వాయువదంతరాత్మా ।
స బాహ్యమభ్యంతరనిశ్చలాత్మా జ్ఞానోల్కయాపశ్యతి చాంతరాత్మా ॥ ॥ 12 ॥

యత్రయత్ర మృతో జ్ఞానీ యేన వా కేన మృత్యునా। యథా
సర్వగతం వ్యోమ తత్రతత్ర లయం గతః ॥ ॥ 13 ॥

ఘటాకాశమివాత్మానం విలయం వేత్తి తత్త్వతః। స గచ్ఛతి
నిరాలంబం జ్ఞానాలోకం సమంతతః ॥ ॥ 14 ॥

తపేద్వర్షసహస్రాణి ఏకపాదస్థితో నరః ।
ఏతస్య ధ్యానయోగస్య కలాం నార్హతి షోడశీం ॥ ॥ 15 ॥

ఇదం జ్ఞానమిదం జ్ఞేయం తత్సర్వం జ్ఞాతుమిచ్ఛతి ॥ అపి
వర్షసహస్రాయుః శాస్త్రాంతం నాధిగచ్ఛతి ॥ ॥ 16 ॥

విజ్ఞేయోఽక్షరతన్మాత్రో జీవితం వాపి చంచలం । విహాయ
శాస్త్రజాలాని యత్సత్యం తదుపాసతామ్ ॥ ॥ 17 ॥

అనంతకర్మశౌచం చ జపో యజ్ఞస్తథైవ చ ।
తీర్థయాత్రాభిగమనం యావత్తత్త్వం న విందతి ॥ ॥ 18 ॥

అహం బ్రహ్మేతి నియతం మోక్షహేతుర్మహాత్మనాం । ద్వే పదే
బంధమోక్షాయ న మమేతి మమేతి చ ॥ ॥ 19 ॥

మమేతి బధ్యతే జంతుర్నిర్మమేతి విముచ్యతే ।
మనసో హ్యున్మనీ భావే ద్వైతం నైవోపలభ్యతే ॥ ॥ 20 ॥

యదా యాత్యున్మనీభావస్తదా తత్పరమం పదం ।
యత్రయత్ర మనో యాతి తత్రతత్ర పరం పదమ్ ॥ ॥ 21 ॥

తత్రతత్ర పరం బ్రహ్మ సర్వత్ర సమవస్థితమ్ ।
హన్యాన్ముష్టిభిరాకాశం క్షుధార్తః ఖండయేత్తుషమ్ ॥ ॥ 22 ॥

నాహం బ్రహ్మేతి జానాతి తస్య ముక్తిర్న జాయతే । య
ఏతదుపనిషదం నిత్యమధీతే సోఽగ్నిపూతో భవతి । స వాయుపూతో
భవతి । స ఆదిత్యపూతో భవతి। స బ్రహ్మపూతో భవతి । స
విష్ణుపూతో భవతి । స రుద్రపూతో భవతి । స సర్వేషు
తీర్థేషు స్నాతో భవతి । స సర్వేషు వేదేష్వధీతో భవతి ।
స సర్వవేదవ్రతచర్యాసు చరితో భవతి। తేనేతిహాసపురాణానామ్
రుద్రాణాం శతసహస్రాణి జప్తాని ఫలాని భవంతి ।
ప్రణవానామయుతం జప్తం భవతి । దశ
పూర్వాందశోత్తరాన్పునాతి । స పంక్తిపావనో భవతి । స మహాన్భవతి ।
బ్రహ్మహత్యాసురాపానస్వర్ణస్తేయగురుతల్పగమనతత్సంయోగిపాతకేభ్యః
పూతో భవతి । తద్విష్ణోః పరమం పదం సదా పశ్యంతి సూరయః ।
దివీవ చక్షురాతతం॥ తద్విప్రాసో విపన్యవో జాగృవాంసః
సమింధతే। విష్ణోర్యత్పరమం పదం॥ ఓం సత్యమితి ॥

**॥ ఇత్యుపనిషత్ ॥**

ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణముదచ్యతే ।
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి పైంగలోపనిష్త్సమాప్తః**